# ఇది సీతాకాలం

చెల్లూరి సీతారాజేశ్వరరావు

విశ్వం ఆ మధ్య స్నేహితులతో కాశ్మీర్ వెళ్లాడు. చలికి ఆగలేక రెండొందలు పెట్టి స్వెట్టర్ కొనుక్కున్నాడు.

చలికాలం గడిచింది.

స్వెట్టర్ మూలకిపోయింది.

విశ్వం వేసవి సెలవులకి యింటికివచ్చాడు. విశ్వానికి పాతికేళ్ళు! సన్నగా చామనచాయగా వుంటాడు. డిగ్రీ చదువుతున్నాడు.

విశ్వమంటే ఎవరికీ తెలియదు. మరి బాలస్వామిగారి అబ్బాయంటే?.... బోలెడుగౌరవం. అవును బాలస్వామి సామాన్యుడు కాదు.

ఆయనకి పొలాలున్నాయి. ఇనప్పెట్లు వున్నాయి. కార్లున్నాయి. రాజకీయాల్లో పేర్లున్నాయి. (మంచి పేరు. చెడ్డపేరు. పదవి వున్నప్పుడు పుణ్యమూర్తి. లేకపోతే పాపాల భైరవుడు).... విశ్వం ఆయన గారాలబిడ్డ.

అది బొత్తిగా పల్లెటూరు. టౌన్‌కిపోతేగాని ఏం తోచదు. విశ్వం ఓ మధ్యాహ్నం నిద్రలేచే సరికి బాలస్వామి ప్రయాణమవుతున్నాడు.

"బాబూ! లంకపొలంపోయి వస్తావా? నేను ఏలూరుపోవాలి".

కాలక్షేపంగా వుంటుందని విశ్వం బయలుదేరి గోదావరి దగ్గరకి వచ్చాడు. చిన్ననావ సిద్ధంగా వుంది.

మూడు గంటలు. ఎండలో చురుకుదనం తగ్గింది. గోదావరి చిక్కనపడుచులా వుంది. మధ్యనున్న పచ్చికదిబ్బలపై పశువులు మేస్తున్నాయి. విశ్వం నావదిగి లంకలోకి నడిచాడు.

జొన్నచేలమధ్యనుంచి సన్నటిబాట. ఎటు చూసినా తోటలు! నిశ్శబ్దంగాకూడ వుంది.

పది నిముషాల్లో వాళ్ళపొలానికి వచ్చేశాడు. కూలీలు పొగాకు విడదీసి కట్టలుగా కడుతున్నారు. 'చిన్నబాబు'ని చూసి సోమయ్య పీటతెచ్చివేశాడు!

విశ్వం సిగరెట్ వెలిగించాడు.

అక్కడ అతడుచేసే పనేంలేదు. చూడ్డం తప్ప. కూర్చోవడం విసుగుగావుంది. పోదామనుకున్నాడు.

ఆ పని చెయ్యలేకపోయాడు.

చూసి.... చప్పరించాడు. బాగుందనుకున్నాడు. దృష్టి మార్చ లేక పోయాడు. ఓ ముసలి కూలీని ప్రక్కకి పిలిచి వాడికి సిగరెట్ దానంచేశాడు. దొరగారికి వాడు కృతజ్ఞుడై పోయాడు.

"ఎవర్రా?"

"గురుమూరితి సెల్లెలండి. ఇజీ నారంలో వుండేది. తండ్రిపోగానే ఈడికివచ్చేసింది. సీతండి పేరు."

సాయంత్రం విశ్వానికి యింటిదగర నుంచి టిఫిన్, కాఫీ వచ్చింది. విశ్వం దూరంగా మర్రిచెట్టు దగ్గరకిపోయి "సీతా!" పిలిచాడు.

"పిలిశారా బాబూ" సీత వచ్చింది.

> విశ్వం కసిగా సిగరెట్ నలిపేశాడు సీతకోసం వచ్చినట్లు తెలియకూడదని. అక్కడ పనిచేసేవార్ని గదమాయించి పడేశాడు పని సరిగ్గా చెయ్యడంలేదని! కాసేపుండి యింటికి బయలుదేరాడు. రెడ్డప్ప పొలం వెళితే బాగోదేమో! ఇంటికి వెళ్ళి ఎంగిలిపడి, పడుకున్నాడు

"మంచినీళ్ళు"

సీత మంచినీళ్ళు తెచ్చింది. విశ్వం టిఫిన్ ఆమె చేతిలో పెట్టాడు. అతడికి సీతని చూసిన మైకంలో సహించలేదు.

"నా కెందుకు బాబూ!"

"తినమంటూంటే"

సీత తింటోంది. సీత అందంగా తినగలదు అనుకున్నాడు. అవును సీత ఏం చేసినా అందంగా వుంటుంది.

సీత వయసులో వుంది.

విశ్వం ఆమెను చూస్తూ కూర్చున్నాడు. అవీ ఇవీ అడిగాడు. ఎన్నడిగినా తనివి తీరడం లేదు.

సీత వయసులో వుంది. పచ్చి వయసులో వుంది. పండిన జాంపండులా వుంది. ఎర్రనేత చీరయినా, అందమైన శరీరానికి ఆభరణంలా వుంది.

చీకటిపడింది. విశ్వం కూలీలకి 'కూలి' పంచి యిచ్చాడు. సీతకి కావాలనే 'అయిదు' ఎక్కువ యిచ్చాడు.

సీత తిరిగి యిచ్చేసింది.

"ఉంచుకో"

"మీ డబ్బు నాకెందుకు బాబూ!"

అందరూ గోదావరిదగ్గరికి వచ్చారు. అది చిన్న నావ. ఆరుగురుకంటె పట్టరు.


"ముందర బేచీలో బాబుగార్ని ఎల్లిపోనీండి" అన్నాడు పాలేరు.

సీత ఆఖర్న వుండటం చూసి తనూ ఆగిపోతూ "నాకు తొందరేం లేదురా! వాళ్ళని వెళ్ళనీ" అన్నాడు.

"ఇప్పుడెళ్ళి అన్నం వండుకోవాలేమో!" పలకరించాడు సీతని.

"మా ఒదినమ్మ వండేస్తాది"

నావ వచ్చింది. చీకటి, నక్షత్రాల వెలుగు



మాత్రమే వుంది. నావ నెమ్మదిగా పోతోంది. గ్రామంలోని దీపాలు చమక్‌మంటూ కనిపిస్తున్నాయి. విశ్వం ఓ మూలగా నించున్నాడు. సీత ప్రక్కనే వుంది. తూలిపడ్డట్లు రెండుసార్లు ఆమెపై వడ్డాడు! మెత్తగా తగిలింది ఆమె శరీరం.

సీతకి కోపం వచ్చింది. చిననాటి పూరుకుంది. ఏమనలేక దూరంగా జరిగింది.

విశ్వానికి ఆరాత్రి అన్నమూ ఎక్కలేదు. నిద్రా రాలేదు. సీత కనిపిస్తోంది, కవ్విస్తోంది, కావాలనిపిస్తోంది.

తొమ్మిది గంటలకికాని లేవనివాడు, పెందరాళే లేచి లంకపొలం వెళ్ళాడు. అప్పటికే కూలీలు వచ్చివున్నారు.

వారిలో సీత లేదు.

విశ్వానికి చేదుగా వుంది. పాలేరుని పిలిచి అడిగాడు.

"అయిదుగురు చాలనండన్నారు పెద్దయ్యగారు. అందుకే సీతని పిల్వలేదు బాబూ!"

సీత లేకుండా ఆ లంకలో గడపడమా? సస్పెన్సు తెలిసిన సినిమా చూస్తున్నట్లు బోర్‌గా వుంది. సీతకోసం పాలేర్ని పంపించాడు. పాలేరు అరగంటలో తిరిగి వచ్చాడు. "సీత లేదుబాబూ! రెడ్డప్పగారి పనిలోకి పోయిందట!"

విశ్వం కసిగా సిగరెట్ నలిపేశాడు. సీత కోసం వచ్చినట్లు తెలియకూడదని, అక్కడ పనిచేసేవార్ని గదమాయించి పడేశాడు పని సరిగ్గా చెయ్యడంలేదని! కాసేపుండి యింటికి బయలుదేరాడు.

రెడ్డప్ప పొలం వెళితే?

బాగోదేమో!

ఇంటికి వెళ్ళి ఎంగిలిపడి పడుకున్నాడు. రాత్రి నిద్ర లేదేమో వెంటనే నిద్రపట్టేసింది.

నాలుగింటికి మెలకువ వచ్చింది. మేడదిగి క్రిందనున్న వంటింటిలోకి వచ్చాడు. తలుపులు మూసివున్నాయి.

పెరట్లో పనికుర్రాడు మొక్కలకి నీళ్ళు పోస్తున్నాడు. విశ్వాన్ని చూసి "అమ్మగారు మాట్నీకి వెళ్ళారుబాబూ! టీ ఫ్లాస్కులో వుందని చెప్పమన్నారు" అన్నాడు.

ఫ్లాస్కులోని టీ చల్లారిపోయింది.

పైగా ఆకలి వేస్తోంది.

ఆవేళ సంతరోజని గుర్తువచ్చింది. వేడి వేడి పకోడీలయినా తినవచ్చునని బయలుదేరాడు.

సంతలో సీత కనిపించింది.

ఏదో వెతుక్కుంటోంది.

"ఏమిటి సీతా?" దగ్గరకెళ్ళాడు.

"అయిదు నోటు పడిపోయింది బాబూ!"

"ఇంతమంది జనంలో ఇంకా వుంటుందా? నేనిస్తాను తీసుకో!" తీసి యిచ్చాడు.

సీత మొహమాటం పడింది.

"ఉంచమంటున్నానా?" చేతిలో పెట్టి నొక్కాడు.

పడేసి, సరుకులు తీసుకురాకుండా వచ్చావని పదిన తిడుతుందని తీసుకుంది. చేపలు, కూరలు కొనుక్కుంది. విశ్వం ఆమెకోసం మొగలో

కాబాడు. పకోడీ పొట్లం ఆమెకోటి ఇచ్చాడు.

"రేపు మా పనిలోకి రావాలి"

"పొగాకు పని అయిపోతాదండి"

"మామిడి తోటకిరా. కాయలు కోయిస్తాం. ఇంటికి జేరవేద్దువుగాని. వస్తావుకదూ!"

సీత తలూపింది. "వస్తా బాబూ! చీకటి పడుతోంది"

'ఏంజెలిక్ బ్యూటీ నీది సీతా! నువ్వు కావాలి. ఐ విల్ విన్ యు!' అనుకున్నాడు.

రాత్రి తండ్రితో చెప్పాడు. "రేపు మామిడి కాయలు కోయించివేస్తానండీ?"

కొడుక్కి వ్యవసాయంమీద శ్రద్ధ కలిగినందుకు ఆ తండ్రి హృదయం సంతోషించింది. "అలాగే బాబూ! రేపయినా యివన్నీ నువ్వు చూసుకోవాలిందే."

చెట్టుమీద నర్సిగాడు మామిడి కాయలు కోస్తుండగా క్రింద సీతతో జోకులు పేలుస్తూ కూర్చున్నాడు విశ్వం. కాలం తెలియడంలేదు. సాయంత్రానికి కాయలు కోయడం పూర్తయింది. రెండు బస్తాలు అయినాయి.

"ఇంటిదగ్గర వేసిరా!" నర్సిగాడ్ని పంపాడు.

"నన్ను కూలికి ఎందుకు పెట్టినట్లు"

"నాతో కబుర్లు చెప్పడానికి"

ముసురుగా వున్న ఆకాశం ఒక్కసారి వాన గుమ్మరించింది. దగ్గరలో పశువులశాల వుంది. ఇద్దరూ అందులోకి వెళ్ళారు.

వాన ఎక్కువయింది. గాలి, ఉరుములూ తోడయ్యాయి. ప్రకృతి వణికిపోతోంది.

విశ్వమూ వణికిపోతున్నాడు.

దగ్గరగా సీతని చూసి

లాక్కుని, పెదాలు కొరికాడు.

'వదలండి బాబూ!'

సీత పెనుగులాట వ్యర్థం, ఆమె కేకలు వ్యర్థం, ఆమె వేడుకోలు వ్యర్థం.

విశ్వం ఆమె యవ్వనంతో చలి కాచుకున్నాడు.

ఆరాటం తీరింది.

నర్సిగాడు గొడుగు తీసుకుని వచ్చాడు. సీత మూలగా జరిగింది.

"అయ్యగారు మీ కోసరం పంపారు బాబూ!"

"నువ్వు కూడారా సీతా!"

విశ్వం లోపల మండిపడ్డాడు నర్సిగాడు అప్పుడు వచ్చినందుకు. రాననడం బాగోదు!

"ఒద్దులేబాబూ!"

సీత తడిసి వెళ్ళిపోయింది.

వాన తెచ్చిన ప్రళయంకంటే ప్రచండంగా వుంది ఆమె హృదయం.

మర్నాడు ప్రొద్దుట విశ్వం మోటార్ సైకిల్ మీద పోతూండగా చెరువుదగ్గర నీళ్ళు పట్టుకెళుతూ సీత కనిపించింది.

"టౌన్ కెళదాం! పదింటికి బస్‌దగ్గరకి వచ్చెయ్యి"

సీత మాట్లాడలేదు.

"నీతో చాలా మాట్లాడాలి సీతా! రావాలి తప్పక"

రాననలేకపోయింది. నిన్న జరిగిన సంఘటనతో ఎదురు తిరగలేకపోయింది.

టౌన్ చేరుకునేసరికి రెండయింది. విశ్వం రిక్షా లాడ్జీముందు ఆపించాడు. సీతకోసం పాలిష్టర్ చీర వగైరాలు కొన్నాడు.

గదిలోకి వచ్చాక, "ఇక్కడికెందుకు?" అనడిగింది.

"ముందు స్నానంచేసి బట్టలు వేసుకో. ఈలోగా టిఫెన్ తెస్తాను" విశ్వం ముందుకు వెళ్ళిపోయాడు.

విశ్వం బజారులో తిరుగుతూండగా బాలస్వామి కనిపించాడు. ఆయన కొడుకునితీసుకుని ఛయిర్మన్ గారింట్లో పార్టీకివెళ్ళాడు. విశ్వం వెళ్ళిపోదామన్నా కుదరలేదు. సాయంత్రమైంది తండ్రిని వదిలించుకునేసరికి. హడావిడిగా లాడ్జికివచ్చాడు.

"ఇంతసేపా? కంగారుపడుతున్నాను!"

సీత ముస్తాబులోవుంది. పల్లెతనంపోయి నాగరీకంగావుంది, "ఎంత బాగున్నావో తెల్సా?" ముద్దుపెట్టుకున్నాడు.

"ఎల్లిపోదాం.... సీకటయిపోతోంది".

"తెల్లవారిపోదాం! మీ అన్నకి నేను చెబుతాలే!"

సీత కంగారుపడ్డా ప్రయోజనంలేకపోయింది. అతడు టిఫిన్ తినమంటున్నా తినలేకపోయింది.

"నా కొద్దుబాబూ! ఆకలిగాలేదు".

"బాధపడుతున్నావా?" ఆమె చెక్కిళ్ళపై కన్నీళ్ళు తుడిచాడు.

మాట్లాడలేదు.

"నిన్ను అన్యాయం చెయ్యను సీతా! నన్ను నమ్ము. నువ్వు నాకు నచ్చావు. నిన్ను పెళ్ళి చేసుకుంటాను".




### స్వర్గం-నరకం

"అయ్యా! మీరు స్వర్గం, నరకం, అనే నవలలు వ్రాసారు కదా? వాటి గురించి ఏమైనాచెప్తారా?" కవి కిశోర కొండల్రావ్‌ని ప్రశ్నించాడు ఓ విలేఖరి.

"స్వర్గం వివాహానికి పూర్వం రాశాను. నరకమేమో వివాహమైనతర్వాత రాశాను." నెమ్మదిగా జవాబిచ్చారు కొండల్రావ్‌గారు.

—కోటంరాజు విశాలి (తెనాలి)

పొగడ్త —ఎ వి ఎమ్



"నిజంగానా! మరి మీరు పెద్దోళ్ళు. మీవోరు ఒప్పుకుంటారా?"

"నన్ను కాదనరు మావాళ్ళు. నువ్వు నా భార్యవి"

సీతలో విచారం తొలగిపోయింది. విశ్వం వాగ్దానాలతో కొత్తబలం తెచ్చుకుంది. కొండంతబలం పొందింది.

తనుయిస్వంబాబు పెళ్ళాం! కార్లు, మేడ, సిరులు, కూలి పనికిపోనక్కరలేదు.... సీత కళ్ళముందు అలలు. కలలు కాంతులు.

నేడు యిష్టంగానే చీరవిప్పింది. యవ్వనాన్ని కానుకగా యిచ్చింది. మకరంద మాధుర్యాలు విశ్వంకోసం ఒలకబోసింది.

ఇదరికీ తీయతీయగా కొన్ని రోజులు గడిచాయి. రోజూవచ్చే విశ్వం రెండ్రోజులయినా, నాల్గురోజులయినా కనిపించలేదు. ఊర్లో అడగ్గా చదువుకి బెంగుళూరు వెళ్ళిపోయాడని తెల్సింది.

మరి చెప్పలేదేం తనకి. సీత బాధపడింది. టైం లేదేమోనని సరిపెట్టుకుంది. ఉత్తరం రాస్తాడని ఎదురుచూస్తోంది.

ఆనిరీక్షణలో కొన్ని నెలలు.

ఇప్పుడు ఆమె సీత కాదు.

సీత ప్లస్ అమ్మ.

వేవిళ్ళు! కన్నీళ్ళు విశ్వం మాయచూసి తను మోసపోయిందని అరం చేసుకుంది సీత!

"ఒళ్ళుమదం ఎక్కిచచ్చావా? ఎవడే వాడు?" గురుమూర్తి చెల్లెల్ని పట్టుకుని బాదగొట్టాడు

విశ్వం పేరు బయటపడింది.

విశ్వం దసరా సెలవలకి యింటికి వచ్చాడు.

"మా సెల్లెల్ని మనువాడతానన్నావుకదా! మూరం ఎట్టించనాయిస్వం బాబూ!" గురుమూర్తి సౌమ్యంగా అడిగాడు.

"నీ చెల్లెలా్న? ఏవరామె?" తెగ ఆశ్చర్యపోయాడు.

సీత పేరుచెప్పినా గుర్తురాలేదు. "నాకలాంటి వారెవరూ తెలియరే!" విశ్వం మరో దుష్యంతుడయిపోయాడు.

గురుమూర్తి ఆవేశాన్ని అణుచుకుని, మర్నాడు కులపెద్దల్ని, యితర గ్రామనాయకులను సీతని తీసుకుని బాలస్వామి యింటి దగ్గర పంచాయితీ పెట్టాడు.

కొడుకు కొంపముంచాడని బాలస్వామి తెల్సుకున్నాడు. సమర్థించడానికి దారిలేదు. పైగా ఎదర ఎలక్షన్లు వస్తున్నాయి. చెడ్డపేరు తెచ్చుకోకూడదు ఓట్లుపోతాయి,పదవిపోతుంది.

"నాకీ సీత ఎవరో తెలియదు నాన్నా!"


బాలస్వామి కోపంగాచూశాడు. "ఇంకా అబద్ధం చెప్తావ్? ఛీ.... నా కడుపున చెడబుట్టావురా? నీ ముఖం చూపించకు!"


## 'కాశ్మీర్ స్నో' ద్వారా ఉచిత బహుమతులు పొందండి

ఎల్లప్పుడూ మీ ముఖ సౌందర్యానికి క్రొత్త అందాన్ని తెచ్చే కాశ్మీరు స్నో ఇప్పుడు మీకు అదృష్టాన్నికూడా అందిస్తోంది.

మరేమీ లేదు. బొమ్మలో చూపిన విధంగా కాశ్మీరు స్నో కార్టను కత్తిరించండి. లోపలగల ఖాళీ స్థలంలో మీ పేరు. విరునామా వ్రాసి ఈ క్రింది అడ్రసుకు పంపండి.

ఎంట్రీ రుసుములేదు



KASHMIR SNOW
LUCKY DIP
POST BOX No. 2622
MADRAS-600 032.



లక్కీడిప్‌లో పాల్గొన్న మీ ఎంట్రీలు న్యాయబద్ధమైన కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఎంపిక చేయబడతాయి. కమిటీ సభ్యుల నిర్ణయమే తుది నిర్ణయమై ఉంటుంది ఈ బహుమతులు ఆంధ్రప్రదేశ్ మరియు ఒరిస్సా రాష్ట్రములనందు మాత్రమే.


మీ ఎంట్రీలను 10-6-81 లోపు మాకు పంపించండి. 15-5-81 లోపు అందిన ఎంట్రీలకు గెలుపొందడానికి రెండు అవకాశాలు ఉన్నాయి.

### మీరు గెలుచుకోబోయే బహుమతులు

మొదటి బహుమతి—మర్ఫీ టు.ఇన్.వన్ (రేడియో కాసెట్ రికార్డర్)
రెండవ బహుమతి—సుమీత్ మిక్సి
మూడవ బహుమతి—ర్యాలిస్ డీలక్స్ టేబుల్ ఫ్యాన్
నాల్గవ బహుమతి—6 లీటర్ల ప్రెస్టేజ్ ప్రెషర్ కుక్కర్
ఐదవ బహుమతి—ఇమిటేషన్ నగల సెట్
ఆరవ బహుమతి—స్టెయిన్‌లెస్ స్టీలు టిఫిన్ క్యారియర్
ఇవిగాక 81 కన్సొలేషన్ బహుమతులు ఉన్నాయి.

'కాశ్మీర్ స్నో' ఈరోజే కొనండి.

రెండు డ్రాలు – 15-5-81 & 15-6-81



త్వరపడండి! ఈరోజే మీ ఎంట్రీలను మాకు పంపండి.

బాలస్వామి కొడుకుని మాట్లాడనివ్వలేదు. చడామడా తిట్టారు. నీకు నాకు సంబంధం లేదన్నారు. "నిన్ను ఒక స్నేహితుడిలా చూసు


ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు.
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2×2 రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు... వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
ఐ.డి. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట ... విజయవాడ-2.



తెల్లమచ్చలు
మా స్వస్తికా బ్యూటి తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 నెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును
తెల్ల వెంట్రుకలుండవు
'పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా 'కేష్‌రంజన్' ఆయుర్వేదిక్ పెంపెడ్ ఆయిల్ తెల్లవెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లవిగా మార్చి అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును లాభం పొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు
ధర రు. 12. 3 Phials 30/-
SHYAM AYURVED BHAVAN (5)
P.O. Katri Sarai (Gaya)


కున్నాను నా దగ్గర ఎందుకు భయపడ్డావ్? ఆ పిల్లమీద యింట్రెస్టువుంటే చెప్పచ్చుకదా.... పెళ్ళిచేసేవాడ్ని".

చుట్టూ రాజనం ఆయన్ని శాంతింప చెయ్య బోయాడు.

"నా గుమ్మం ఎక్కడానికి వీల్లేదు. ఇంత పనిచేశాకా నువ్వు నా కొడుకువేకాదు.... నీకు నాకు సంబంధంలేదు. నీ దారినీది "గురు మూర్తి కేసి తిరిగి" వాడ్ని తీసుకుపోయి పెళ్ళి చేసెయ్యి" అన్నారు.

కొడుకుని సమర్థిస్తాడనుకున్నారు అంతా! కాని అలా జరగలేదు. న్యాయంచెప్పాడు. కొడుకిని జాలిపడలేదు. జనం పొగిడారు.

విశ్వం గురుమూర్తి యింట్లో మకాం వేశాడు. సీత అన్నం తినమంది. విశ్వం ఏమీ తినలేదు.

రెండురోజులు గడిచాయి.

గురుమూర్తి ముహూర్తం పెట్టించాడు. రాత్రి పెళ్ళి. విశ్వం వెస్పామీద పట్నం బయలుదేరారు.

వెంటనే వూర్లోకి కబురువచ్చింది. విశ్వానికి యాక్సిడెంటయింది. మోటారు సైకిల్ తుక్కు తుక్కు అయింది. విశ్వానికి గట్టిగా దెబ్బలు తగిలితే చతుర్వేది హాస్పిటల్‌లో వున్నాడని! సీత, గురుమూర్తి హాస్పిటల్‌కి వెళ్లారు.

ఎవరు వెళ్ళినా బాలస్వామి వెళ్ళలేదు. ఆయనది ఒకటేపాట "వాడు నా కొడుకు కాదు. సీత మొగుడు!"

డాక్టరు చతుర్వేది ఆపరేషను చేయా లన్నాడు. రెండు వేలవుతుందన్నాడు. గురు మూర్తి దగ్గరేముంది? బాలస్వామినీ అడిగాడు.

"వాడు మీ యింటి అల్లుడు. వాడి బాధ్యత మీదే నాది కాదు".

"ఇది పంతాలకిపోయే సమయమా బాబూ! ఆలస్యమైతే చినబాబు దక్కడు".



మచ్చిక

భర్తలు ఆఫీసుకెళ్ళాక తర్వాత సుశీ, రమ కబుర్లు మొదలెట్టారు.

"ఏమే సుశీ! మీ వారిని అంత బాగా మచ్చికెలా చేసుకోగలిగావు? అని అడిగింది రమ.

"పెళ్ళికాకముందు నేను 'జూ'లో పని చేసేదాన్ని ఆ అలవాటు ఇలా ఉపయోగపడు తోందిలే" అంది సుశీ.

—తుమ్మలపల్లి శివప్రసాద్ (హైద్రాబాద్)

సీతకూడ ఏడ్చింది. పసుపు కుంకుమలు నిలబెట్టమంది.

బాలస్వామి శిల. కరగలేదు. "నీ భర్తగా వాడికి నేనేం చెయ్యను. చెయ్యలేను!

సీతకి అర్థమైంది. చలించిపోయింది. విశ్వం బాధ చూడలేకపోయింది. వైద్యానికి డబ్బు కావాలి. ఉన్న తండ్రికి కనికరంలేదు. తమకి సానుభూతి వుంది. కాని దానికి విలువ లేదు. విశ్వం లేవాలంటే, లేచి తిరగాలంటే....

ఏం చేయాలి?

అదే చేసింది. యుగయుగాల ఈ దేశ సంస్కృతికి అనుగుణంగా సీత, గురుమూర్తి చెల్లెలు సీత, కన్నెతనపు లాలిత్యంలో పల్లెలో నిన్నటిదాకా ఛెంగుఛెంగున ఎగిరిన సీత....

అగ్నిప్రవేశం చేసింది. కిర్సనాయిలు పోసి నిప్పంటించుకుంది. తన భర్తగా కాకపోతే, వారి కొడుకవుతాడు. ఆపదలో సాయం లభిస్తుంది.

ఈ వార్త అందరికీ తెలియలేదు. కొందరికే తెల్సింది. బాలస్వామికి ముఖ్యంగా తెల్సింది.

పెద్దలు వచ్చి బాలస్వామికి నచ్చజెప్పి. కొడుకుదగ్గరకు తీసుకెళ్ళారు.

"ఇక్కడ మంచి వైద్యం జరగదు. మద్రాసు తీసుకుపోతాను" కొడుకుని కారు ఎక్కించుకున్నాడు.

"సీత చచ్చిందిరా...."

"గుడ్ డాడీ!"

బాలాస్వామి ఎన్నికల్లో గెలిచాడు తిరుగు లేని మెజారిటీతో!

*


బ్యాంకు రిక్రూట్‌మెంట్ పరీక్ష
గుమస్తాల రిక్రూట్‌మెంట్‌కు నిపుణులైనవారిచే నిర్వహించబడుచున్న ఆరువారాల ఇంటెన్‌సివ్ ట్రయినింగ్ కోర్సులో వెంటనే చేరండి!
ఇతర వివరాలకు సంప్రదించండి;
ఒరియన్ కంప్యూటర్స్ అండ్ బిజినెస్ సిస్టమ్స్
1-8-27/17, గుల్షన్ రెస్టారెంట్ వద్ద, చిక్కడపల్లి, హైదరాబాద్-500020